# [illegible]

**— కె. ఆర్. కె. మోహన్**

**ఆ స్టార్ హోటల్ ఎత్తైన గుట్ట మీద ఉండడంతో దూరాన్నుంచే కనిపిస్తోంది. ఆ రోజు రిపబ్లిక్‌డే కావడంతో రంగు రంగుల దీపాలతో రకరకాల డిజైన్లతో అద్భుతంగా అలంకరించారు ఆ హోటల్ని. ఆ దీపాల కాంతులు కృష్ణపక్ష దశమినాటి చీకట్లను పారద్రోలుతూ పట్టపగలును తలపింపజేస్తున్నాయి.**

రజనీకాంత్ ఎక్కి వచ్చిన టాక్సీ స్లోప్స్ మీద ప్రయాణం చేసి హోటల్ ముందు పోర్టికోలో ఆగింది.

మీటర్ చూశాడు.

పదిహేను రూపాయల అరవై పైసలు అయింది.

జేబులోంచి ఇరవై రూపాయల నోటు తీసి టాక్సీ డ్రైవర్ చేతిలో పెట్టాడు రజనీకాంత్.

దాన్ని తీసుకుని జేబులో వేసుకుని నవ్వు ముఖంతో ఓ సలాం కొట్టి మారు మాట్లాడకుండా కారు స్టార్టు చేసి వెళ్ళిపోయాడు డ్రైవర్.

మిగిలిన చిల్లర, కనీసం రూపాయలేనా డ్రైవర్ తిరిగి ఇచ్చింది లేదు.

ఇమ్మని రజనీకాంత్ అడిగిందీలేదు.

స్టార్ హోటల్స్‌లో దిగేవాళ్ళు డబ్బుని విచ్చలవిడిగా ఖర్చుపెట్టాలి. అది రూలు. పైగా సోషల్ స్టాటస్‌కి ముఖ్యమైన క్వాలిఫికేషన్.

చిల్లర అడగడం అవమానం. అడిగితే మనవంక అదోలా చూస్తారు డ్రైవర్లు. మనసులో పీకుతున్నా మాట్లాడకూడదు. సాధారణంగా ఏ డ్రైవరూ తిరిగి ఇయ్యడు. అతగాడు ఇస్తే కస్టమర్‌ని అవమానించినట్లన్నమాట. ఎవడైనా సత్యకాలపు డ్రైవర్ తిరిగి ఇయ్యబోతే, అతని వంక చిరునవ్వుతో చూస్తూ "ఫర్వాలేదు-ఉంచుకో" అనాలి. అది మర్యాద.

రిసెప్షన్ దగ్గరకి వెళ్ళి తన రూం నెంబరు చెప్పి తన కోసం ఎవరైనా వచ్చారా? అని అడిగాడు రజనీకాంత్.

సమయం 8-30 అవుతోంది.

గోపాల్ 8-30 - 9-00 మధ్య వస్తానన్నాడు.

ఇప్పుడో మరి కొంచెం సేపట్లోనో అతను వస్తాడు.

బయట చాలా చోట్ల తిరిగి రావడంతో విసుగ్గా ఉంది.

"నా కోసం మిస్టర్ గోపాల్ అనే ఆయన వస్తారు. నేను రూఫ్‌గార్డెన్‌లో ఉంటాను. ఆయన వస్తే అక్కడికి డైరెక్టు చేయండి" అని రిసెప్షనిస్ట్‌తో చెప్పి ముందుకి సాగాడు రజనీకాంత్.

తిన్నగా పోయి రూఫ్ గార్డెన్‌లో ఓ మూలన కూర్చున్నాడు.

అక్కడి నుంచి క్రిందన వున్న స్విమ్మింగ్ పూల్ చుట్టూ వున్న దీపాలకాంతిలో కరగించిన వెండి పోసినట్లుగా మెరుస్తూ కనిపిస్తోంది. ఇంక నగరంలో నాలుగు వైపులా మైళ్ళతరబడి వున్న లైట్లు కన్నుల పండువ చేస్తున్నాయి.

జనవరి నెల-నిజానికి బయట చలి వణికించాలి. కాని ఈసారి చలి తక్కువగా ఉంది. పైగా ఆ దీపాల వేడికో ఏమో చల్లగానే ఉంది కాని చలి మాత్రం అనిపించడంలేదు.

మనసుని ఆహ్లాదపరచే అటువంటి వాతావరణంలో కూర్చుని వుంటే చక్కని ఆలోచనలు వచ్చి కలం ముందుకి సాగుతుందేమోనని రజనీకాంత్ ఆశ.

**టానా-**
**ఆంధ్రసచిత్ర వార పత్రికల**
**సంయుక్త సాహితీ -**
**సంబరంలో**
**రు. 500/- బహుమతి**
**పొందిన కథ**

రజనీకాంత్ మనసులో ఏవేవో ఆలోచనలు వస్తున్నాయి. కానీ ఏదీ ఓ రూపం అంటూ సంతరించుకోకుండానే మస్తిష్కపు పొరలలో మాయం అవుతోంది.

మరో పది నిమిషాలలో గోపాల్ అక్కడికి వచ్చాడు.

"హల్లో రజనీ.....ఏం....ఇతివృత్తాల వేట ఇంకా పూర్తి కాలేదా?" అని అడిగాడు ఎదురుగా కూర్చుంటూ.

"చూడు...ఈ ఇతివృత్తాలనేవి ఉన్నాయే ఇవి నీడ వంటివి. నీడ కోసం పరిగెత్తామనుకో ఎంతదూరం పరుగెత్తినా అది మనకు అందదు. దాన్ని లెక్క చేయకుండా వెనక్కి తిరిగా మనుకో ఆ నీడే మన వెంట పడుతుంది.

ఇతివృత్తాలనేవి మనసుకి స్పందన కలిగినపుడు మదిలో మెదలాలేకాని, కావాలి కావాలి అంటే దొరుకుతాయా?" అన్నాడు రజనీకాంత్.

"ఫైన్. మొత్తం మీద మంచి రచయితవనిపించావు. నువ్వు చెప్పిన దాన్ని బట్టి ఫైవ్‌స్టార్ హోటల్లో మందు కొట్టూ కూర్చున్నా, గండిపేట గెస్టు హౌస్‌లో గడిపినా, కిద్వాయ్ గార్డెన్స్‌లో కిమ్మనకుండా కూర్చున్నా, పబ్లిక్ గార్డెన్స్‌లో పబ్లిక్ కంట పడకుండా తిరిగినా నీకు కావలసిన కథా వస్తువు మాత్రం దొరకలేదన్నమాట..."

నవ్వుతూ అన్నాడు గోపాల్.

"అరే...నా దిన చర్య అంతా నా వెనకాలే డిటెక్టివ్‌లా వచ్చి చూసినట్లు చెప్పేస్తున్నావే. నిజంగా అవన్నీ తిరిగి తిరిగి వచ్చాను. అయినా చక్కని థీం మాత్రం దొరకలేదు" అన్నాడు రజనీకాంత్ నిరాశగా.

"అది సరేకాని.....ఇవన్నీ ఎలా చెప్పావు?"

అని మళ్ళీ అడిగాడు ఆశ్చర్యంగా.

"ఏముంది.....విన్నదాన్ని వర్ణించాను. పెద్ద పెద్ద సినీ రచయితలంతా అంతేన టగా. ప్రొడ్యూసర్స్ వాళ్ళని స్టార్ హోట ల్స్‌లో కూర్చోబెట్టి "అన్ని" సౌకర్యాలూ కల్పించి కథలూ, డైలాగులూ రాయిస్తార టగా!" అన్నాడు గోపాల్.

"నిజమే. తన సొమ్ము కాదుగా ఊరి వారి పసుపూ ఊరివారి కుంకుమా ఊరేగ వయ్యా" అని ఆ ఆముదం ఏదో ప్రొడ్యూ సర్‌దే అవుతుంది కదా. అయినా ఆ భోగం కూడా అందరు రచయితలకీ ఉండదులే. నోట్లో వెండి చెంచా పెట్టుకుని పుట్టిన వాళ్ళకే ఉంటుంది." అన్నాడు రజనీ కాంత్ నవ్వుతూ.

అలాగే చూపిస్తున్నారు. మనమూ అలాగే చూడడానికి అలవాటుపడ్డాం. దాంతో మనకి ఊహల్లో కూడా అటువంటి రూపాలే మెదు లుతాయి. అలాగే కవులంటే వాళ్ళు ప్రత్యేక జాతి అని వాళ్ళు ఊహా లోకాల్లో విహరిస్తుం టారనీ, సిగరెట్ మీద సిగరెట్ ఊదేస్తుం టారనీ, లాల్చీ పైజమా వేసుకుంటారనీ, గోల్డ్ రిమ్డ్ కళ్ళజోడు పెట్టుకుని ఓరగా చూస్తుంటారనీ, జుట్టు రేపుకుని ఉంటారనీ, మధ్య మధ్య మద్యం సేవిస్తుంటారనీ -ఇలా విచిత్రమైన అభిప్రాయాలు ఉన్నాయి. అలా కొందరు ఉండే మాట నిజమేగాని అందరూ అలా ఉంటారనీ కాదు - ఉండాలనీ కాదు. అదేమీ వాళ్ళ యూనిఫాం కాదు. అటు వంటి రూలూ లేదు. అయితే కొందరికి





"మరి ఐడియాలు రావాలంటే ఎవ్వరూ లేని చోట చెట్లూ గుట్లూ పట్టుకు తిరుగు తారట కదా రచయితలు!"-మళ్ళీ అడిగాడు గోపాల్.

"చూడు చాల మందికి ఒక్కొక్క వృత్తి వారిని గురించి రకరకాల అభిప్రాయాలూ ఊహారూపాలూ ఉన్నాయి చూడు. మన నాట కాలలో, సినిమాలలో రౌడీ అంటే గళ్ళలుంగీ, బుంగమీసాలూ, కలిసిన కనుబొమలూ బుగ్గ మీద కాయ ఉండితీరతాయి. అలాగే షావు కారు అంటే బొంగురు గొంతూ, ముఖాన చిన్న బొట్టూ వగైరా ఉండాలి. వాళ్ళు

ప్రశాంతంగా వుంటే ఆలోచనలు వస్తాయి. మరికొందరికి దట్టంగా దమ్ములాగందే రావు. ఇవన్నీ వాళ్ళ వీక్‌నెసెస్ కావచ్చు. సెంటి మెంట్స్ కావచ్చు"-చిన్న సైజు ఉపన్యాసం ఇచ్చాడు రజనీకాంత్.

"మరి నువ్వెందుకు తిరిగినట్టు?"

"నేను తిరిగింది ఏమీ ఐడియాల కోసం కాదు. మనసుని స్పందింపజేసి హృదయం మీద చెరగని ముద్రవేసే దృశ్యం ఏమైనా కనిపిస్తుందేమోనన్న ఆశతో తిరిగాను. నేను రాసే కథానిక అంతర్జాతీయ స్థాయిలో ఉండాలి కదా!"

## శ్రీ కె.ఆర్.కె. మోహన్



శ్రీ కె.ఆర్.కె. మోహన్ 'అందని బహుమతి' కథానిక రచయిత. మచిలీపట్నంలో 1933న జన్మించారు. బి.ఏ. వరకు విద్యాభ్యాసం చేసి కాచిగూడా (హైదరాబాద్) హెడ్‌పోస్టు మాస్టరుగా ఉద్యోగం చేస్తున్నారు. గత 30 ఏళ్లుగా రచనా వ్యాసంగం చేస్తున్న వీరి కథలు, నాటికలు, వ్యాసాలు, కవితలు వంటివి మూడు వేలకు పైగా వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. వివిధ పత్రికలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్థల నుంచి 25 బహుమతులు లభించాయి. 1976లో ఇంటర్నేషనల్ పి.యి.ఎన్. (కొరియా) వారు 22 ఆసియా దేశాల నుంచి ఎన్నుకుని "ఏసియన్ లిటరేచర్" అన్న పేరిట ప్రచురించిన గ్రంథంలో ఇండియాకు చెందిన ఐదు కథలలో శ్రీ మోహన్ రచించిన "దిగాడ్ ఫర్ సేకన్" అన్న ఆంగ్ల కథానిక కూడా వుంది.

శ్రీ మోహన్ రచనలు కొన్ని డానిష్ భాషలోకి అనువదించబడ్డాయి. వీరి ఆంగ్ల రచనలు అనేక ఇంగ్లీషు పత్రికలలోను గ్రంథాలలోనూ ప్రచురితమయ్యాయి.

శ్రీ మోహన్ రచనలలో బహుమతి పొందిన మొదటి కథానిక ఆంధ్ర పత్రిక వీక్లీలోనే! వీరు రచించిన 'అనుబంధం' కథానికకు 1962లో ఆంధ్రపత్రిక వీక్లీలో దీపావళి పోటీలలో ద్వితీయ బహుమతి లభించింది.

# అందని బహుమతి

"మరి అటువంటిది ఏమైనా కనిపించిందా?"

"లేదు!"

"అయితే ఎలా? రేపే పంపించి తీరాలన్నావే!"

"నిజమే. కాని ఏంచేస్తాం? అదృష్టం బాగుంటే రేపు మధ్యాహ్నంలోగా మంచి ఇతివృత్తం దొరికితే వెంటనే కథానిక రాసి రాత్రికి పోస్టు చేయగలను. అది జరక్కపోతే అంతే. బ్యాడ్‌లక్ అనుకోవాలి. ఆలస్యంగా ఐడియా వచ్చినా స్వయంగా వెళ్లి ఇచ్చిరావడానికి ఇదేమీ ఏ విజయవాడో కాదు. అమెరికా వెళ్లాలి" అనా ు రజనీకాంత్ నిరాశ నిండిన స్వరంతో.

"ఇంకా టైం ఉందిగా. లెటజ్ హోప్ ఫర్ ది బెస్ట్. విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్" అన్నాడు గోపాల్.

"థాంక్యూ. నీ నోటి వాక్యాన అదే జరగాలి కాని అంతకన్నానా?" అంటూ బేరర్‌ని పిలిచాడు రజనీకాంత్.

బేరర్ వచ్చాక స్నాక్స్‌కీ, డ్రింక్స్‌కీ ఆర్డరిచ్చాడు.

అవి త్రాగడం పూర్తి అయ్యాక బేరర్‌కి పది రూపాయలు టిప్ ఇచ్చాడు.

గుళ్లో శఠగోపం పెట్టి ఆశీర్వదించే పేద పూజారికి పళ్లెంలో కొద్ది పైసలు మించి వెయ్యం. వీళ్లకి మాత్రం టిప్‌లు నోట్లలో ఉండాల్సిందే. ఎవరు ఎంత ఘనంగా టిప్ ఇస్తే వాళ్లు అంత గొప్ప కస్టమర్స్ అన్న మాట. వారికి జరిగే రాచమర్యాదలు ఇన్నీ అన్నీ కావు.

బొంబాయిలో ఒక ప్రముఖ పత్రికకి రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు గోపాల్. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంలో అతనికి మంచి పేరుంది. ఆంధ్రప్రదేశ్‌లో అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్న లాకప్ మరణాలమీద సమాచారం సేకరించి ప్రత్యేక వ్యాసం రాయడానికి హైదరాబాద్‌కి వచ్చాడు గోపాల్.

బొంబాయిలోనే వుంటూ కొన్ని పత్రికలకు కాలమిస్టుగా పనిచేస్తూ ఎన్నో వాటికి ఫ్రీలాన్స్ రైటర్‌గా ఉంటున్నాడు రజనీకాంత్. అతనికీ హైదరాబాద్‌లో ఏదో పని వుంటే తానూ బయలుదేరాడు.

ఇద్దరూ మిత్రులు కావడం, ఇంచుమించు ఒకే వృత్తిలో ఉండడంవల్ల ఇద్దరూ కలిసే హైదరాబాద్ వచ్చి ఆస్టార్ హోటల్లో డబుల్ రూం తీసుకున్నారు.

అమెరికానుంచి వెలువడే ఒక ప్రముఖ పత్రిక అంతర్జాతీయ స్థాయిలో కథానికల పోటీని ప్రకటించింది. మొదటి బహుమతి ఐదువేల డాలర్లు. అంటే సుమారు యాభై వేల రూపాయలు. ఆ పోటీ అంతర్జాతీయ స్థాయిలో ఉండడం, బహుమతులు మొత్తం ఎంతో ఆకర్షణీయంగా ఉండడంతో, యూనివర్శల్ అప్పీల్‌వున్న ఇతివృత్తాన్ని ఎన్నుకుని మంచి కథానిక రాసి పోటీకి పంపాలని సంకల్పించాడు రజనీకాంత్.

ఎన్నో రోజులు గడిచిపోయినా, మనసుకి తృప్తినిచ్చే ఇతివృత్తమేదీ అతనికి తట్టలేదు. ఏ సబ్జెక్టు తీసుకున్నా అవన్నీ దంచి దంచి వదిలేసిన సరుకే అనిపించింది. ఆ మర్నాడు అది పోస్టయి తీరాలి. సరియైన ఇతివృత్తం తట్టాలేకాని, రెండు మూడు గంటల్లో దానిని చక్కని కథగా మలచగలడు రజనీకాంత్.

మిత్రులిద్దరూ తమ రూంలోకి వెళ్లిపోయారు.

తన రిపోర్టింగ్ రాసుకుంటూ కూర్చుండిపోయాడు గోపాల్.

మంచంమీద పడుకుని అటూ ఇటూ దొర్లసాగాడు రజనీకాంత్.

ఎంతకీ ఆలోచన రాక అలాగే కలత నిద్రలోకి జారుకున్నాడు.

**************************

మర్నాడు ప్రొద్దున్నే మేటర్ సేకరించడానికి వెళ్లిపోయాడు గోపాల్. పది గంటలకి భోజనంచేసి బయటపడ్డాడు రజనీకాంత్. అప్పటికీ అతనికి ఏమీ ఆలోచన రాలేదు.

ఇంక కథరాసే ఆలోచనకి స్వస్తి చెప్పి పని చూసుకోడానికి బయలుదేరాడు.

ఆ స్టార్ హోటల్‌కి కొంచెం దూరంలోనేవున్న ఒక చిన్న వీధిలో ఒక ఉడిపి హోటలుంది. ఆ సందులోంచి వెళ్తే తాను వెళ్లవలసిన చోటుకి దగ్గర దారి అవుతుంది. అందువల్ల ఆ సందులోంచి నడవసాగాడు రజనీకాంత్.

ఇంతలో ఆ ఉడిపి హోటల్ దొడ్డి గుమ్మంలోనుంచి ఒక మేటెడు పుల్లిస్తరాకుల్ని బయటపడేశారు హోటల్ వాళ్లు. వెంటనే వాటిని పంచుకుని వాటిలో వదిలేసిన ఎంగిలి ఆహార పదార్థాలను ఏరుకోసాగారుయానాదివాళ్లు. సాధారణంగా హోటళ్లల్లో తినేది తక్కువ పారేసేది ఎక్కువ ఉంటుంది. అందువల్ల ఎంగిలి కూడైనా ఎక్కువగానే దొరుకుతుంది.

వాళ్లలో ఒక యానాది కుర్రవాడు పదేళ్లుంటాయి - తనకి దొరికిన పదార్థాలని ఒక గుడ్డలో మూట కట్టుకున్నాడు. అందులోంచి కొంతతీసి వాడివంకే ఆశగా చూస్తున్న ఓ చీడకుక్కకి కొంచెం పెట్టాడు.

ఎంగిలి కూడుకోసం కూడా కొట్లాడుకునే ఈ రోజుల్లో, ఆ చిన్నపిల్లవాడు తనకి

పై వారమే
టానా బహుమతి పొందిన
మరో చక్కని కథ!
శిష్యదక్షిణ

దొరికిన దానిలో కుక్కకి కూడా పెట్టడం విస్మయం కల్గించింది రజనీకాంత్ కి.

అంతలో ఆ కుర్రవాడు అన్నంమూటలో తాను వెళ్లాల్సిన వైపే ముందుకి నడిచాడు.

వాడు ఎక్కడికి వెళ్తాడో చూడాలన్నట్లు వెనకాలే ఆసక్తిగా నడవసాగాడు రజనీకాంత్.

ఆ స్టార్ హోటల్ వెనకభాగాన ఒక మురికివాడ వుంది. నిజానికి సాయంత్రం పూట ఆ హోటల్ నీడ ఆ మురికివాడమీద పడ్తుంది కూడా.

ఇటు చూస్తే ఆకాశ హర్మ్యం. అటు చూస్తే మురికికూపం. ఆ కుర్రవాడు తిన్నగా ఆ మురికివాడలోని ఒక గుడిసె దగ్గరకు వెళ్లాడు. గుడిశ ముందు నులక మంచంమీద ఒక రోగిష్టి దగ్గుతూ పడుకుని ఉన్నాడు. అతను బహుశా వాడి తండ్రి కాబోలు.

వాడు రాగానే ఇంట్లోంచి ఇద్దరు చిన్న పిల్లలు మురికి బట్టలతో ముక్కు చీమిడితో బయటకి వచ్చి వాడిని చుట్టేశారు. వాళ్లు వస్తూ లోపల్నుంచి బొచ్చెలు తెచ్చారు.

ఆ కుర్రాడు అన్నం మూటవిప్పి ముందుగా మంచం మీదున్న రోగిష్టికి కొంత పెట్టి, మిగిలిన దాంట్లో చిన్న పిల్లలకి పెట్టి వాళ్లు తిన్నాక మిగిలినది తాను తీసుకున్నాడు.

అందరూ కలసి ఆ అన్నాన్ని పరమాన్నంగా భుజించసాగారు.

ఆ సమయంలో వారెవరి ముఖంలోనూ తాము గర్భదరిద్రులమని కాని ఎంగిలి కూడు తింటున్నామన్న బాధ కానిలేదు. అనిర్వచనీయమైన తృప్తి ఉంది. వాళ్లమ్మ లేదు కాబోలు. అన్నీ తానే అయినట్లుగా ప్రవర్తించాడు ఆ పసివాడు.

ఆ వయసు పిల్లలు మామూలుగా ముందు తాము తిని మిగిలింది తతిమా వాళ్లకి ఇస్తారు. కాని వీడు అన్నం దొరికిన చోటా తినలేదు. తెచ్చాక కూడా అందరికీ పెట్టి, మిగిలినదానిని అందరితోనూ పంచుకొని ఆనందంగా తింటున్నాడు.. ఎంతటి ఔన్నత్యం!

రజనీకాంత్ కొంచెం దూరంనుం ఇదంతా గమనిస్తున్నాడు.

ఇంతలో వాళ్లు అన్నం తినడం పూర్తి అయింది.

వాడు కాసిని నీళ్లు త్రాగి, చేతులు కడుక్కుని లోపలనుంచి ఒక చెక్కపెట్టె, బ్రష్, గుడ్డలు తెచ్చాడు.

వాటిని తీసుకుని ముందుకి సాగి రోడ్ మలుపులో బూట్ పాలిష్ దుకాణం తెరిచాడు పేవ్ మెంట్ మీద.

ఆ వయసులో వాడు ఎంతటి బాధ్యత పూనాడు!

రోగిష్టి తండ్రినీ, ఛిన్నారి చెల్లెళ్లనీ సాకుతున్నాడు.

నిజంగా వాడిని ఏమనాలి! ఏ చదువిచ్చింది వాడికా సంస్కారం!

ఇదంతా చూడగానే రజనీకాంత్ మనసులో చక్కని ఇతివృత్తం మెదిలింది. అతని అన్వేషణ ఫలించింది. వెంటనే తిరిగి హోటల్ కి వెళ్లి, ఆ బాలుడి పాత్రను హైలైట్ చేస్తూ చక్కని కథని చకచకా రాసి టైప్ చేసి అదే రోజున సమయం మించిపోకుండా పోస్టు చేశాడు.

***********************

ఎనిమిది నెలలు గడిచాయి.

న్యూయార్క్ పత్రిక పోటీ ఫలితాలను ప్రకటించింది.


రజనీకాంత్ కథానికకు మొదటి బహుమతి వచ్చింది.

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు - పైగా యాభై వేల రూపాయలు!

ఓహ్...ఒక్కసారిగా రజనీకాంత్ స్టార్ హోటల్ లాగా పైకెదిగిపోయాడు.

గోపాల్, రజనీకాంత్ ఆనందానికి అవధుల్లేవు.

ఆ వారంలోనే వాళ్లిద్దరికీ ఏదో పనుండి మళ్లీ హైద్రాబాద్ కి వచ్చారు. తిరిగి అదే స్టార్ హోటల్లో దిగారు. రూంలో విశ్రాంతి తీసుకుంటుండగా గోపాల్ సరదాగా అడిగాడు.

# రికార్డు సృష్టించిన శునకరాజం!



ఒకే ఈతలో 13 పిల్లల్ని కన్న ఘనత మన రాష్ట్రంలోని శునకరాజం దక్కించుకుంది. జర్మన్ షెప్పర్డ్ జాతికి చెందిన ఈ శునకరాజం ముద్దు పేరు సోనియా. అనంతపురంలోని ఒక కుటుంబం అపురూపంగా పెంచుకుంటున్న ఈ సోనియా గర్భం ధరించిన అరవై మూడు రోజుల తర్వాత పదమూడు పిల్లలకు తల్లి అయి కూర్చుంది. పుట్టిన వాటిలో ఒక మగపిల్ల చనిపోగా 12 మిగిలాయట. వాటిలో మూడు మగవి, తొమ్మిది ఆడవి. ఇన్ని పిల్లల్ని కని ప్రపంచ రికార్డు కొట్టేసిన సోనియాను బెంగుళూరులోని ఒక పశువుల డాక్టర్ వద్ద నుంచి 30 రోజులప్పుడు తెచ్చుకొని ఆ కుటుంబం ఎంతో అపురూపంగా పెంచుకుని పెద్దదాన్ని చేశారు. ఇంతమంది పిల్లల్నికన్నా నా ప్రతాపం చూడండంటూ ఎంత ఠీవిగా పడుకుందో సోనియా!

"వెల్ మై బాయ్. యాభై వేలు కొట్టేశావు. మరి ఇందులో అసలు వ్యక్తికి ఎంతిస్తావు?" అన్నాడు.

"అసలు వ్యక్తా! అసలు వ్యక్తి ఎవరు? నాదేమైనా కాపీ కథ అనుకుంటున్నావా?"

"అవును. ముమ్మాటికీ కాపీ కథే."

"వాట్ డూ యు మీన్?" అన్నాడు రజనీకాంత్ ముఖం చిట్లించుకుంటూ.

"అవును చిట్టి తండ్రీ. ఆ యానాది కుర్రవాడేగా నీ కథలో హీరో. వాడి జీవితాన్ని నువ్వు కాపీ కొట్టలేదూ? వాడి వ్యక్తిత్వం అంత గొప్పగా వుండబట్టే నీ కథకి బహుమతి వచ్చింది. అఫ్‌కోర్స్ . నీ చిత్రణ కూడా గొప్పగా వుంది కనకనేననుకో!"

ఒక్క క్షణం మౌనంగా ఉండిపోయాడు రజనీకాంత్.

"నిజమే గోపాల్. నాకు ఈ ఆలోచన రానేలేదు. రియల్లీ ఐఫీల్ గిల్టీ ఆఫ్ మి. నిజం. ఇందులో వాడికీ వాటా వుంది." అన్నాడు.

"నీకు అనిపించకపోవడంలో ఆశ్చర్యం లేదు. మనం పుట్టిన ప్రపంచం తీరు అది. పెరిగిన వాతావరణం రీతి అది. నువ్వే కాదు. నేనూ అంతే. మనందరం అంతే. మన పత్రికలు చూడు. "ఇన్‌వెస్టిగేటివ్ జర్నలిజం",

## అందని బహుమతి

"రిసెర్చి టాపిక్స్", "మిర్రర్ ఇమేజెస్" - ఈవిధంగా రకరకాల పేర్లు పెట్టి సంఘంలో జరుగుతున్న అన్యాయాల్ని ఫొటోలతో సహా అతి పదునైన భాషలో ప్రచురిస్తాయి.

ఇందులోఏ అభాగ్యుల గురించి రాశామో వారికి చేయూత ఇస్తాయా? సినిమాలు చూడు. కార్మిక సమస్యలమీద, పేదల బ్రతుకు మీద ఆడపడుచుల అన్యాయాలమీద ఎన్నో చిత్రాలు తీసి దండిగా సొమ్ము పిండుకుంటారు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు. మరి ఆ లాభాల్లో ఏ కొంచెమైనా ఆ కష్టజీవుల కన్నీళ్లు తుడవడానికి ఇస్తారా? ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి. మనది నాగరిక ప్రపంచం. ఈ ప్రపంచంలో ఎవడిలోకం వాడిది. మనం ఇతరుల లోకంలో జొరబడాలని చూస్తాం కాని, ఇతరుల్ని మన లోకపు ఛాయలకు కూడా రానీయం. మనం చదువుకున్న వాళ్లం. విద్యాధికులం, కాని మనకున్న సంస్కారం ఇది. ప్రతి దాన్నీ ఎక్స్‌ప్లాయిట్ చేసి, కమర్షియలైజ్ చేసి డబ్బు సంపాదించే సంస్కృతిని అలవర్చుకున్నాం. మనం విద్యాధికులం కదూ?" అన్నాడు గోపాల్ ఆవేశంగా.

"నిజం గోపాల్, మన వీపు మనకి కనిపించనట్లు, మనలోట్లు మనకి కనిపించవు. నిజంగా ఆ యానాది కుర్రవాడి వ్యక్తిత్వంతో పోలిస్తే మనం ఎంత హీనంగా ఉన్నామో అర్థమవుతుంది. ఇంత గొప్ప బహుమతి వచ్చినప్పుడు కనీసం ఆ కుర్రవాడు నా మనసులోకి కూడా రాలేదంటే సిగ్గువేస్తోంది. వెంటనే వెళ్లి వాడిని కలుసుకుని వాడి కుటుంబానికి ఎంతో కొంత సహాయం చేయాలి." అంటూ లేచాడు రజనీకాంత్.

మౌనంగా అతన్ని అనుసరించాడు గోపాల్.

ఆ కుర్రవాడు బూట్‌పాలిష్ చేయడానికి కూర్చునే చోట వెళ్లి చూశారు. కాని వాడు అక్కడలేడు.

ఎవర్ని అడిగితే మాత్రం ఎవరు చెప్తారు?

వెంటనే అక్కడి నుంచి వాడు ఉండే మురికివాడకి వెళ్లారు. అక్కడ ఇప్పుడా మురికివాడ లేదు.

దాన్నికూలగొట్టి, మరో ఆకాశ హర్మ్యం నిర్మించడానికి పునాదులు వేశారు.

ఆ పేద జీవితాలు ఏ పునాదులలో పూడిపోయాయో!

○